




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
నవంబరు 11, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అజారుద్దీన్

మైనార్టీల సంక్షేమం,
పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖల బాధ్యతల స్వీకరణ

కుటుంబ సభ్యులతో కలిసి సచివాలయానికి రాక

ముస్లిం మత పెద్దల ప్రార్థనల అనంతరం బాధ్యతలు

టీమిండియా మాజీ కెప్టెన్, తెలంగాణ మంత్రి అజారుద్దీన్ ఈరోజు తన శాఖల బాధ్యతలు స్వీకరించారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో కుటుంబ సభ్యుల సమక్షంలో, ముస్లిం మత పెద్దల ప్రార్థనల మధ్య ఆయన బాధ్యతలు చేపట్టారు. ఆయనకు కేటాయించిన మైనార్టీల సంక్షేమం, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖల మంత్రిగా అధికారికంగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ, తనపై ఎంతో నమ్మకం ఉంచి

(మిగతా 2వ పేజీలో)

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌దే!: సీఎం రేవంత్

బీఆర్ఎస్ ప్రభావం తగ్గిందని సీఎం వ్యాఖ్య

నవీన్ యాదవ్ విజయం ఖాయం అన్న విశ్వాసం

ఓటింగ్ రోజున మంత్రులు ౦
అప్రమత్తంగా ఉండాలని ఆదేశం

ఓటు శాతం పెరిగితే విజయం
మరింత బలపడుతుందని అభిప్రాయం

ముఖ్యమంత్రి నివాసంలో మంత్రులతో
బ్రేక్‌ఫాస్ట్ సమావేశం నిర్వహణ

పోలింగ్ దశలో జాగ్రత్తలు,
బాధ్యతలు స్పష్టంగా వివరించిన సీఎం



హైదరాబాద్, నవంబర్ 10 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సమీపిస్తున్న కొద్దీ బీఆర్ఎస్ ప్రభావం తగ్గుతూ వస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, ప్రస్తుతం అందిన సమాచారం ప్రకారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం

(మిగతా 2వ పేజీలో)



## రేవంత్ రెడ్డి ఎన్ని డ్రామాలు ఆడినా.. ఓటర్లు ఎవరికి ఓటేయాలో ముందే నిర్ణయించుకున్నారు: హరీశ్ రావు

కాంగ్రెస్ మద్యం, డబ్బును విచ్చలవిడిగా పంపిణీ చేస్తోందని ఆరోపణ

లక్షకు పైగా చీరలు, మిక్సీలను ఓటర్లకు ఎరగా వేస్తోందన్న హరీశ్

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు చేసినట్లు వెల్లడి



## స్పీకర్ ఉద్దేశపూర్వకంగా ఎమ్మెల్యేల అనర్హత విచారణను ఆలస్యం చేస్తున్నారు

ధిక్కార పిటిషన్‌తో పాటు సుప్రీంకోర్టులో
బీఆర్ఎస్ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు

సీజేఐ ధర్మాసనం జూలై 31న ఇచ్చిన
ఆదేశాలను అమలు చేయలేదని బీఆర్ఎస్ వాదన

అత్యవసర విచారణ కోరిన
మోహిత్‌రావు విజ్ఞప్తిని ధర్మాసనం తిరస్కరించింది

"సీజేఐ రిటైర్ అయినా సుప్రీంకోర్టు బంద్ కాదు"
:: సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్య

ఈ నెల 14న బీఆర్ఎస్
పిటిషన్లతో పాటు విచారణ జరిగే అవకాశం

న్యూఢిల్లీ: తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై విచారణను స్పీకర్ కావాలనే ఆలస్యం చేస్తున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు జూలై 31న ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ కార్యాలయం ఇప్పటికీ అమలు చేయలేదని వారు పిటిషన్లలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద్, కల్వకుంట్ల సంజయ్, చింతా ప్రభాకర్ తదితరులు సుప్రీంకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు

(మిగతా 2వ పేజీలో)

# ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో సమీపంలో భారీ పేలుడు.. 10 మంది మృతి

ఎర్రకోట మెట్రో రైలు స్టేషన్ సమీపంలో ఒక కారులో పేలుడు

పలు వాహనాలకు అంటుకున్న మంటలు

ఎనిమిది మంది మృతి, పలువురికి గాయాలు

ఎనిమిది కార్లు ధ్వంసం







దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట మెట్రో రైలు స్టేషన్ సమీపంలో ఒక కారులో ఈ పేలుడు చోటుచేసుకుంది. ఈ ఘటనలో పలు వాహనాలకు మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయని సమాచారం. ఎనిమిది కార్లు ధ్వంసమయ్యాయి. ఒక కారులో పేలుడు సంభవించగా, పక్కనే ఉన్న మిగిలిన కార్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. పేలుడులో గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గేట్ నెంబర్-1 సమీపంలో పార్కింగ్ చేసిన కారులో సాయంత్రం 6.45 నిమిషాలకు పేలుడు సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుంది. ఏడు ఫైరింజన్లతో మంటలను అదుపులోకి తెస్తున్నారు. ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు కూడా సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. పేలుడుకు గల కారణాలు తెలియాల్సి ఉంది. ఇది ఉగ్రవాద చర్యనా? లేక ప్రమాదవశాత్తు జరిగిందా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.




## అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్ సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

విశాఖ కేంద్రంగా భారీ ఎకనామిక్ రీజియన్

రాష్ట్రాన్ని గ్రోత్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని చంద్రబాబు వెల్లడి

శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఈ ప్రాంతం విస్తరణ

ఆర్థిక మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై అధికారులతో చర్చ

సమావేశానికి హాజరైన సీఎస్, పలువురు ఉన్నతాధికారులు

ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. సోమవారం సచివాలయంలో ఆయన ఈ అంశంపై ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. విశాఖపట్నాన్ని కేంద్రంగా చేసుకుని రాష్ట్రానికి ఒక ప్రధాన గ్రోత్ హబ్ ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. ఈ సమీక్షలో భాగంగా శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఉన్న జిల్లాలను కలుపుకొని 'సమగ్ర విశాఖ ఎకనామిక్ రీజియన్'ను ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై ప్రధానంగా చర్చించారు. ఈ ప్రాంతంలోని సహజ వనరులు, మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటూ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ఆర్థిక ప్రగతికి బాటలు వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్య సాధన కోసం ఒక పటిష్టమైన 'ఎకనామిక్ మాస్టర్ ప్లాన్' రూపొందించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రణాళికలో ఆయా జిల్లాల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, పెట్టుబడులకు అనువైన వాతావరణం కల్పించడం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, పర్యావరణ పరిరక్షణతో కూడిన సుస్థిరాభివృద్ధి సాధించడం వంటి కీలక అంశాలు ఉండాలని ఆయన సూచించారు.ఈ కీలక సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో పాటు ఆర్థిక, పర్యాటక, పారిశ్రామిక, రవాణా, ఐటీ, మున్సిపల్, వ్యవసాయ, ప్రణాళికా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వారు తమ విభాగాల పరంగా చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రికి వివరాలు అందించారు.

# వ్యవసాయ మార్కెట్ వద్ద రోడ్డుప్రమాదం ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన లారీ





మిర్యాలగూడ నవంబర్ 7:-( వార్త మిర్రర్) : మిర్యాలగూడ మండలం వ్యవసాయ మార్కెట్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది నేరేడుచర్లకు చెందిన పోరెడ్డి అప్పిరెడ్డి శుక్రవారం సుమారు 2 గంటలకు తన ట్రాక్టర్ ట్రైలర్ లో వరిధాన్యం లోడుచేసుకొని మిర్యాలగూడ రైస్ మిల్లులో అమ్మకానికి ట్రాక్టర్ నడుపుతూ వస్తున్నాడు. మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో అవంతిపురం గ్రామం వ్యవసాయ మార్కెట్ యార్డు ఎదుటకు చేరుకున్నప్పుడు, మిర్యాలగూడ నుండి అవంతిపురం మార్కెట్ యార్డు వైపు వస్తున్న లారీ లోడుతో లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా, అధిక వేగంతో, తప్పు దారిలో కోదాడ %-%జడ్చర్ల జాతీయ రహదారిపై నడిపి, ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టడంతో ట్రాక్టర్ దెబ్బతిన్నతో పాటు వరి ధాన్యం రోడ్డుపై చల్లా చదురుగా పడిపోయి ట్రాక్టర్ పూర్తిగా దెబ్బతింది.ట్రాక్టర్ నడుపుతున్న యజమానికి రెండు మోకాళ్లకు, ఎడమచేతి అరకు శరీరంలోని ఇతర భాగాలకు గాయాలు అయ్యాయి. లారీ డ్రైవర్ మిర్యాలగూడ కు చెందిన శ్రీరాములు అని ఫిర్యాదుదారు గుర్తించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ లక్ష్మయ్య తెలిపారు.

## బస్వాపురం నిర్వాసితులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించాలి: డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

### బస్వాపురం రిజర్వాయర్ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని బస్వాపురం రిజర్వాయర్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి, నిర్వాసితులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించాలని డిమాండ్ చేశారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, ఈ సందర్భంగా మాట్లాడుతూ బస్వాపురం, గంధ మల్ల రిజర్వాయర్ పనులను పూర్తి చేసి యాదాద్రి జిల్లా నియోజకవర్గ ప్రాంత ప్రజలకు నీరు అందించి సస్యశ్యామలం చేయాలని, డిమాండ్ చేశారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ బునాది గాని కాల్వ పనులను తక్షణమే చేపట్టాలన్నారు



## నేటి సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం: బత్క అశోక్ యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : నేడు భువనగిరి పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించే సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలిపారు శ్రీకృష్ణ యాదవ సంఘం భువనగిరి మండల అధ్యక్షులు బాత్క అశోక్ యాదవ్, భువనగిరి పట్టణ కేంద్రంలో సదర్ సమ్మేళనం చాలా సందడిగా సాగుతుందని, డబ్బుల మోతలు, డీజే చప్పుళ్లతో దున్న రాజుల ఆటపాటలతో కోలాహలంగా జరుగుతుందని ఈ సదర్ సమ్మేళనంలో ప్రముఖ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, పలు పార్టీల నాయకులు పాల్గొంటారని తెలిపారు



## ఘనంగా కె ఆర్ సి ఫౌండేషన్ చైర్మన్ కర్నె రవి చరణ్ జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 10( వార్త మిర్రర్) : తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత, ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ కుమారుడు కె.ఆర్.సి ఫౌండేషన్ చైర్మన్ కర్నె రవి చరణ్ జన్మదినం సందర్భంగా చౌటుప్పల్ లో కె.ఆర్.సి ఫౌండేషన్ సభ్యులు బిఆర్ఎస్వి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం కర్నె రవి చరణ్ వీరాభిమానులు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్వీ నాయకులు బంగారు వెంకటేష్,బిఆర్ఎస్వీ చౌటుప్పల్ మున్సిపల్ నాయకులు ఊదరి రాకేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శివాలయం దగ్గర ఎంతో మంది నిరుపేదలకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డిఎల్ఎఫ్ ఫౌండేషన్ చైర్మన్ దాసరి లవలేష్, బిఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మండలం నాయకులు ఉప్పు కృష్ణ, బిఆర్ఎస్ నారాయణపురం మండలం నాయకులు రవి శంకర్,గంగాదేవి గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక తీర్పు బీసీల రాజకీయ జైత్రయాత్రకు బాటలు వేయాలి

### బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ పిలుపునిచ్చారు

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 10 : "బీసీలు ఈసారి కేవలం ఓటు వేయడం కాదు %-% భవిష్యత్తు తరాల రాజకీయ గమ్యాన్ని నిర్ణయించబోతున్నారు," అని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో కొంతమంది అహంకారపూరిత వ్యాఖ్యలతో బీసీల మనోభావాలను దెబ్బతీయడానికి ప్రయత్నించినా, ఈసారి బీసీలు ఐక్యంగా, చైతన్యంతో ఓటుహక్కును వినియోగించి, అట్టి అజ్ఞానులకు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీసీ అభ్యర్థి విజయం సాధించడం చారిత్రక అవసరం అని, ఇది అసెంబ్లీలో బీసీలకు దక్కాల్సిన 70 సీట్ల సాధనకు తొలి మెట్టుగా నిలుస్తుందని ఆయన తెలిపారు. "ప్రజల ఓటు తీర్పు ఈసారి అన్ని రాజకీయ పార్టీలకు స్పష్టమైన సందేశం ఇవ్వాలి ౹ బీసీలను ఇకపై తక్కువ అంచనా వేయలేరని, వారిని విస్మరించడం రాజకీయంగా ప్రమాదకరమని," అని దాసు సురేశ్ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలపరచే దిశగా ప్రతి ఓటరిని తప్పక ఓటు వేయమని పిలుపునిస్తూ, ఆయన అన్నారు ౹ "ప్రతి ఓటు బీసీల రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే ఆయుధం. ఈ ఉపఎన్నిక బీసీలు తమ తలరాతను తామే మార్చుకునే స్వర్ణావకాశం. మన ఓటుతో మన గౌరవాన్ని, మన హక్కులను తిరిగి సాధిద్దాం." సామాజిక న్యాయం, సమాన హక్కులు, రాజకీయ ప్రాధాన్యతల దిశగా బీసీల ఉద్యమం మరింత బలంగా కొనసాగాలని, ఈ ఉపఎన్నిక బీసీల రాజకీయ జైత్రయాత్రకు నాంది కావాలని దాసు సురేశ్ ఆకాంక్షించారు.



# నేడే పోలింగ్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో రాష్ట్ర రాజకీయాలు ఉత్కంఠభరిత దశలోకి ప్రవేశించాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. మొత్తం 407 పోలింగ్ బూత్‌లలో 4 లక్షల మందికిపైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించనున్నారు. ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. పోలింగ్ ప్రక్రియపై వెబ్‌కాస్టింగ్, డ్రోన్‌ల సాయంతో కచ్చితమైన పర్యవేక్షణ ఉంటుంది. ఈ నెల 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన స్థానానికి జరుగుతున్న ఈ ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ త్రిపాక్ష పోటీ సాగిస్తోంది. ప్రచారం ముగిసిన వెంటనే రాజకీయ పక్షాలు ఓటర్ల మద్దతు కోసం రహస్య చర్యలు ప్రారంభించాయి. నగదు పంపిణీతో పాటు వివిధ రకాల ప్రలోభాల ప్రయత్నాలు సాగాయి. ఆదివారం, సోమవారం రోజుల్లో ఒక్కో ఓటుకు వెయ్యి నుంచి రూ.2,500 మధ్య నగదు ఇచ్చినట్లు సమాచారం. కొన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా బోరబండ, రహమత్‌నగర్ ప్రాంతాల్లో మహిళా ఓటర్లకు చీరలు, తాయిలాలు కూడా పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. మహిళా ఓటర్ల ఆకర్షణకై ఒక ప్రధాన పార్టీ ప్రత్యేక వ్యూహం అమలు చేసినట్లు సమాచారం. స్వయం సహాయక సంఘాల మహిళలకు అదనపు ప్రోత్సాహకాలు అందజేసినట్లు ప్రచారం ఉంది.




గ్రూపు సభ్యులకు రూ.2,500, లీడర్లకు రూ.5,000 చొప్పున నగదు ఇచ్చినట్లు సమాచారం. మరో పార్టీ రూ.1,000 చొప్పున పంపిణీ పూర్తి చేసినట్లు చెబుతున్నారు. పోలింగ్ దినాన పూర్తి అప్రమత్తంగా ఉండాలని ప్రధాన పార్టీలన్నీ తమ నాయకులు, కార్యకర్తలకు ఆదేశాలు జారీ చేశాయి. ప్రతి బూత్ ఏజెంట్, అభ్యర్థి, పర్యవేక్షకుడు బ్యాలెట్ బాక్స్‌లు స్ట్రాంగ్ రూమ్ చేరేంతవరకు బాధ్యతగా వ్యవహరించాలని సూచనలు ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రచార పరిస్థితులు, పోలింగ్ రోజుని పర్యవేక్షణపై చర్చించారు. మంగళవారం జరిగే ఓటింగ్ తీరును నిరంతరంగా గమనించాలని ఆదేశించారు. ఇక బీఆర్ఎస్, బీజేపీ కూడా పోలింగ్ పర్యవేక్షణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాయి. ఈ బృందాలు ప్రతి బూత్ నుంచి సమాచారం సేకరించి ప్రధాన నియంత్రణ కేంద్రానికి చేరవేయనున్నాయి.

## అందెశ్రీ మరణం తెలంగాణ జాతికి తీరని లోటు - సంగిశెట్టి ధనుంజయ్

### : అందెశ్రీ కి పద్మశ్రీ అవార్డు ప్రకటించాలి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 : ప్రముఖ కవి రచయిత అందెశ్రీ సోమవారం ఉదయం మరణించాడని చెప్పడానికి మాటలు రావడం లేదు అందెశ్రీ అందని లోకాలకు వెళ్లాడని చింతిస్తున్నాను దుఃఖిస్తున్నాను బాధిస్తున్నాను శ్రద్ధాంజలి ఘటిస్తూ ఉన్నాను అందెశ్రీ జననం, 18,7,1961, సిద్దిపేట జిల్లా రేబర్తి గ్రామంలో జన్మించిన ఆయన స్వస్థలం గతంలో వరంగల్ జిల్లా అందెశ్రీ అసలు పేరు ఎల్లన్న పాటలు పాడడం వలన అందెశ్రీగా పేరు పొందాడు అందెశ్రీ పాటలు మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు తెలుగుజాతి మనది నిండుగ వెలుగు జాతి మనది మరియు తెలంగాణ జాతీయ గీతం ఆయననే రచించి పాడిన అందెశ్రీ గారు జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం తెలంగాణ రాష్ట్ర అధికార గీతం అని చెప్పడానికి సంతోషిస్తున్నాను అందెశ్రీ అందుకున్న అవార్డులు, కాకతీయ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ పొందారు, 2006లో గంగ సినిమాకి నంది పురస్కారం లభించింది, 2017లో దాశరథి సాహిత్య పురస్కారం లభించింది, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం లభించింది, 2024 లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారం లోక్ నాయక్ పురస్కారం అందుకున్నారు తెలంగాణ సాహితి శిఖరం ప్రజల కవి అందెశ్రీ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని ఆవేదనను కలిగించింది ఆయన మరణం సాహితీ లోకానికే కాదు మన అందరికీ తీరని లోటు తెలంగాణ ఉద్యమంలో తన అక్షరాన్ని ఇంధనం గా మార్చి ప్రజల గుండెల్లో నిత్య చైతన్యాన్ని జ్వలింపజేసిన గొప్ప యోధుడు అందెశ్రీ నిత్యం పేద ప్రజల పక్షాన గొంతుక వినిపించిన నిస్వార్థ తెలంగాణ మట్టి మనిషి అందెశ్రీ భౌతికంగా మన మధ్య లేకపోయినా తెలంగాణ రాష్ట్ర అధికార గీతమైన జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం గేయం నిత్యం ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు సీనియర్ జర్నలిస్ట్ నందనవనం పద్మశాలి సంఘం అధ్యక్షులు సంగిశెట్టి ధనుంజయ్ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను

## తెలంగాణ, రాజస్థాన్ రాష్ట్రాలలో ఘోర రోడ్డు ప్రమాదాలు... నివేదిక కోరిన సుప్రీంకోర్టు

జాతీయ రహదారులపై వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ప్రమాద ఘటనలపై నివేదిక సమర్పించాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ)ను, తెలంగాణ, రాజస్థాన్ ప్రభుత్వాలను ఆదేశించింది. గత వారం ఉభయ తెలుగు రాష్ట్రాలలో రెండు భారీ బస్సు ప్రమాదాలు జరిగి 40 మంది మృతి చెందిన విషయం విదితమే. వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో సుప్రీంకోర్టు సుమోటో విచారణ చేపట్టింది. రాజస్థాన్‌లోని ఫలోడీ వద్ద జరిగిన ప్రమాదంపై జస్టిస్ జే.కె. మహేశ్వరి, విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఫలోడీతో పాటు తెలంగాణ-బీజాపూర్ జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదాలపై రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించింది. రోడ్డు నిర్వహణ సరిగా లేకపోవడమే ప్రమాదాలకు ప్రధాన కారణమని సుప్రీంకోర్టు పేర్కొంది. జాతీయ రహదారుల మీద అనుమతి లేని దాబాలు కూడా ప్రమాదానికి కారణమని తెలిపింది. రహదారులపై అనుమతి లేకుండా ఎన్ని దాబాలు ఉన్నాయో సర్వే చేయాలని, రహదారుల పరిస్థితి ఎలా ఉందో నివేదిక ఇవ్వాలని తెలిపింది. రహదారులు సరిగ్గా లేకపోవడమే ప్రమాదాలకు ప్రధాన కారణమని మీడియాలో వచ్చిన కథనాలు స్పష్టం చేస్తున్నాయని, తక్షణ చర్యలు అవసరమని సుప్రీంకోర్టు పేర్కొంది. నిర్వహణ సమయంలో కాంట్రాక్టర్లు తగిన ప్రమాణాలు పాటించారో లేదో వెల్లడించాలని ధర్మాసనం ఆదేశించింది. ట్రక్కులను రహదారి మీద ఆపేసి దాబాలకు వెళుతున్నారని, ఆగిన వాహనాలను ఇతర వాహనాలు ఢీకొనడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ధర్మాసనం పేర్కొంది. దీనిని నిరోధించడం అవసరమని సూచించింది. టోల్ ఛార్జీలు వసూలు చేస్తున్నప్పటికీ రహదారులు మాత్రం సరిగా ఉండటం లేదని పేర్కొంది.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌దే!: సీఎం రేవంత్

దాదాపు ఖాయం అని తెలిపారు. అయినా చివరి దశ వరకు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. "ఓటింగ్ రోజున నిర్లక్ష్యం చేయొద్దు. ప్రతి డివిజన్‌లో నేతలు, కార్యకర్తలు తాము ఇన్‌చార్జిగా ఉన్న ప్రాంతాల్లో రోజు మొత్తం అందుబాటులో ఉండాలి" అని మంత్రులకు ఆదేశాలు ఇచ్చారు. సోమవారం ఉదయం సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో అందుబాటులో ఉన్న మంత్రులతో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ నిర్వహించారు. ఈ భేటీలో ఉప ఎన్నికలో పార్టీ స్థితిగతులను డివిజన్‌ల వారీగా సమీక్షించారు. ఎన్నికల రోజు తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై చర్చించి, ప్రతి నేతకు స్పష్టమైన బాధ్యతలు అప్పగించారు. "పోలింగ్ రోజున తెల్లవారుజామునే కాంగ్రెస్ కార్యకర్తలు, మద్దతుదారుల ఓట్లు వేయించే ప్రక్రియ పూర్తి చేయాలి. ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాలకు చేరేలా చూడాలి" అని సీఎం ఆదేశించారు. పోలింగ్ శాతం పెరిగితే కాంగ్రెస్ విజయం మరింత బలపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. "ప్రతి ఓటు విలువైనది, కాబట్టి చివరి నిమిషం వరకు చురుకుగా ఉండాలి. ఎక్కువ మంది ఓటు వేస్తే మన గెలుపు తేడా పెరుగుతుంది" అని సీఎం మంత్రులకు తెలిపారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు.

## స్పీకర్ ఉద్దేశపూర్వకంగా ఎమ్మెల్యేల అనర్హత విచారణను ఆలస్యం చేస్తున్నారు

చేశారు. మొదటి పిటిషన్‌లో సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారని స్పీకర్‌పై ధిక్కార చర్యలు తీసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు. రెండవ పిటిషన్‌లో స్పీకర్ చర్య తీసుకోనందున ఆ 10మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలను నేరుగా సుప్రీంకోర్టే అనర్హులుగా ప్రకటించాలి అని కోరారు. ఈ రెండు పిటిషన్లను అత్యవసరంగా విచారించాలని న్యాయవాది మోహిత్ రావు మెన్షన్ చేశారు. అయితే సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం వెంటనే విచారణకు అంగీకరించలేదు. సీజేఐ వ్యాఖ్యానిస్తూ "నేను నవంబర్ 24న రిటైరవుతున్నా ఏమిటి? దాంతో సుప్రీంకోర్టు మూతపడదు కదా?" అని పేర్కొంటూ, అత్యవసర విచారణ అభ్యర్థనను నిరాకరించారు. తదుపరి సీజేఐ బాధ్యతలు స్వీకరించేవారి ముందే ఈ కేసు విచారణ కొనసాగుతుందని తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన గడువులో విచారణ పూర్తిచేయడం సాధ్యంకాలేదని స్పీకర్ కార్యాలయం మరో పిటిషన్ (మిస్‌లీనియస్ అప్లికేషన్ - ఎంఏ) దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో విచారణకు మరో 8 వారాల గడువు ఇవ్వాలని సుప్రీంకోర్టును అభ్యర్థించింది.

## రేవంత్ రెడ్డి ఎన్ని డ్రామాలు ఆడినా.. ఓటర్లు ఎవరికి ఓటేయాలో ముందే నిర్ణయించుకున్నారు: హరీశ్

ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, అన్ని వీడియో, ఫొటోల ఆధారాలను ఎన్నికల సంఘానికి అందజేసినట్లు తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరినట్లు చెప్పారు. సీ-విజిల్ యాప్‌లోనూ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఫిర్యాదు చేసినప్పటికీ కొందరు పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఓటర్లు అధికార పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హరీశ్ రావు అన్నారు. అధికార దుర్వినియోగంపై ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర బలగాలను మోహరించాలని కోరుతూ ఆయా బూత్‌ల వివరాలను సమర్పించినట్లు వెల్లడించారు. ముఖ్యంగా మహిళా పోలీసు అధికారులు, ఆశా, అంగన్వాడీ వర్కర్లను ఆయా చోట్ల నియమించాలని కోరామని అన్నారు.

## వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికైన పోగుల రాంబాబు, రాజేందర్ రెడ్డి

### కాలనీ అభివృద్ధికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపిన కమిటీ సభ్యులు



ఎల్బీనగర్,10నవంబర్ వైదేహినగర్ నార్త్ కాలనీ ఓనర్స్ అసోసియేషన్ మూడో వార్షికోత్సవ వేడుకలను కాలనీ అసోసియేషన్ భవనంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సమావేశంలో విజయవంతంగా పూర్తయిన అనేక అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించుకుని, భవిష్యత్తులో నిర్వహించ వలసిన ప్రజావసరాల గురించి విస్తృ త స్థాయి సమావేశంలో సమావేశంలోసభ్యులతో చర్చించి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. వాటిని స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత అధికారులతో సుధీర్ రెడ్డి చర్చించి, సమీక్షించి నిధులు మంజూరు చేయించుకుని, ఆ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. అసోసియేషన్ కోశాధికారి సమర్పించిన మూడు ఏళ్ల ఏళ్లజమాకర్చుల వివరాలను సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు అధ్యక్ష కార్యదర్శులు పోగుల రాంబాబు, రాజేంద్రరెడ్డి లు చెప్పారు,ఈ సర్వసభ్య సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి లు మాట్లాడుతూ నిత్యం కాలనీ శుభ్రతకు సహకరిస్తున్న జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది, విద్యుత్ శాఖ, వాటర్ వర్క్స్ సిబ్బంది వాటర్ వర్క్స్ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. 5.118 జీవో కన్వేయన్స్ డీడ్స్ అమలును పునరుద్దించే విషయాన్ని గురించి తెలంగాణ ప్రభుత్వ అధికారులను మరియు నాయకులను వారి అసోసియేషన్ తరపున అనేక సార్లు కలిసి వారికి వినతిపత్రం ఇచ్చామని గుర్తు చేశారు. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న కార్యవర్గ సభ్యులు 30.11.2025 వరకు కొనసాగుతారని తెలిపారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు పోగుల రాంబాబు మరియు కార్యదర్శి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి హాజరైన కాలనీ అసోసియేషన్ సభ్యులకు కాలనీ సభ్యులకు, మహిళా మణులకు, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను నిర్వహించిన ఎన్నికల అధికారులకు, కాలనీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న మన నియోజకవర్గ శాసనసభ్యులుదేవి సుధీర్ రెడ్డి కి, జిహెచ్ఎంసి అధికారులకు, వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు.



## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం

### - ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి నవంబర్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి:- తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన పబ్బతి శ్రీనివాసులు, యశోద దంపతుల కుమార్తె హారిక వివాహానికి తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మరియు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ రూ"25,000 ఆర్థిక సహాయం అందజేశారు."చేయి చేయి కలుపుదాం.. నిరుపేద ఆడబిడ్డల పెళ్లికి తోడ్పడదాం" అనే నినాదం లో భాగంగా ఈ సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరేష్, పవన్ కుమార్ రెడ్డి, బుచ్చిబాబు పాల్గొని, హారిక తల్లిదండ్రులకు చెక్కును అందజేశారు.



## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం అన్నదాన కార్యక్రమం..

### బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 10

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని వలిగొండ రోడ్డు శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో అయ్యప్ప స్వామి నిత్య అన్నదానం కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ వాణి దంపతులచే ప్రారంభించడం జరిగింది. అయ్యప్ప స్వామి మలాదరులకు అన్నదానం కార్యక్రమము చేయడం వారి పూర్వ జన్మ సుప్రూతం అని వారి అదృష్టంగా భావించారు. వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలి అని అయురూ ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలి అని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు,శివదీక్ష హనుమాన్ దీక్ష మాలదారులు దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్ సన్నిధానం గురుస్వామి, చెరుకు అశోక్ గౌడ్, కళ్ళెం నాగరాజు గౌడ్, చెవగొని మహేష్ గౌడ్, స్వాములు మార్గం శేఖర్ యాదవ్,అందొజు సన్నిధ్ చారి, పోల్దాస్ రాజు,దాసరి మురళిస్వామి, బందరపు శివగౌడ్, చెరుకు చైతన్న, ఆలయం కమిటి సభ్యులు చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రాజకీయ నాయకులు పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ జన్మదిన వేడుకలు.

కోరుట్ల,వార్త మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 10.



కోరుట్ల పట్టణం లో సోమవారం రోజున కోరుట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంత రాజం ఆధ్వర్యంలో కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షులు కొంతం రాజం,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపఅధ్యక్షులు ముక్కెర రాజేష్,చిట్యాల సందీప్ ,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నాగరాజు,వెంకటేశ్వర దేవాలయం డైరెక్టర్ దివాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్,కొంతం నవీన్, సాయి,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్రవ్యాప్త బస్‌జాతను జయప్రదం చేయండి

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 10




సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే బస్సు జాతను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో పెద్ద ఎత్తున అఖిలభారత స్థాయి 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఈ సభ విజయవంతం కోసం రాష్ట్రవ్యాప్తంగా మూడు బస్సు జాతాలు నిర్వహించి విస్తృత ప్రచారం నిర్వహించనున్నామని అన్నారు. ఈ జాతాలలో రెండవ విడత బస్ జాత ఎమ్మెల్సీ నెల్లికండ్ సత్యం ఆధ్వర్యంలో 15 వ తేదీన గద్వాలలో ప్రారంభమై 19వ తేదీన చౌటుప్పల్ పట్టణానికి జాత రావడం జరుగుతుందని, ఈ జాతకు పార్టీ శ్రేణులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని అన్నారు. వంద సంవత్సరాల త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని బ్రిటిష్ పరాయి పాలనకు వ్యతిరేకంగా సాగిన భారత స్వాతంత్రోద్యమంలో అనేక నిషేధాజ్ఞలు ఎదుర్కొని స్వాతంత్రం మా జన్మహక్కని అనేకమంది వీరులను దేశం కోసం అర్పించిన సిపిఐ పార్టీ ఈ దేశంలో ప్రజా ఉద్యమాలలో అనేక త్యాగాలు చేసిందని, పేద ప్రజల హక్కుల కొరకై వారి గొంతుగా నిలబడ్డ సిపిఐ పార్టీ ఈ దేశంలో అట్టడుగు వర్గాల ప్రజల తరపున, దోపిడి, పెట్టుబడిదారుల వర్గాల ప్రయోజనం చేకూర్చే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించిందని. ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యాగాలు ఎంతోమంది రక్తతర్పణతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని వారు పేర్కొన్నారు. ఈ తరుణంలో నిర్వహించే సిపిఐ శతజయంతి ముగింపు ఉత్సవాలకు ప్రజలు శ్రేయోభిలాషులు అన్ని వర్గాల వారు సహకరించి విజయవంతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు., ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడుత రామలింగం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరు వెంకటేష్, ఎల్లంకి మహేష్, టంగుటూరి రాములు,దాసరి అంజయ్య, రోషణగారి అంజయ్య, బద్దుల సుధాకర్, నీళ్ల బిక్షపతి, రొండి నర్సింహా, కడవేరు కౌసల్య, కుంటి పాపయ్య, బోయిని యాదయ్య పాల్గొన్నారు.

## సాయి జీనియస్ హై స్కూల్‌లో లెర్నర్స్ లీడ్ కాన్ఫరెన్స్ - 2025






కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి,నవంబర్ 10 : కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హై స్కూల్ లో ఈ రోజు ఘనంగా సైన్స్ ఫెయిర్ (లెర్నర్స్ లీడ్ కాన్ఫరెన్స్ - 2025) నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సైన్స్, సోషల్ మరియు లాంగ్వేజ్ విభాగాలకు సంబంధించిన సృజనాత్మక మోడళ్లను మరియు ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభ, ఆవిష్కరణా తపన, ఆలోచనా శక్తి అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ చౌకి రమేష్ మాట్లాడుతూ,విద్యార్థుల్లో సైన్స్ మరియు సోషల్ పట్ల ఆసక్తి పెంపొందించేందుకు, సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయి. ఈ ఫెయిర్ ద్వారా పిల్లలు తమ ప్రతిభను ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించే అవకాశాన్ని పొందారు, అని తెలిపారు. పిల్లలు రూపొందించిన ప్రయోగాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రాజెక్టులు మరియు ప్రదర్శనలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని, విద్యార్థులను ప్రోత్సహించారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 10



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల ప్రకారం నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందని వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల ఏడు మందికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 3,90,500 చెక్కులను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో లక్కారం సోమవారం రోజున అందజేశారు. ఈ పథకం ద్వారా ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ఆర్థిక సహాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్,పాక చిరంజీవి,ఎస్.కె జానీ బాబు, వర్కల కుమార్,మాదాన్ని గోపాల్,తూర్పునూరి రవి గౌడ్, పస్తం గంగారాములు, పెద్దగొని రమేష్ గౌడ్, మలిగ మల్లేష్,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.,

## శాస్త్ర పాఠశాలలో షీ టీం అవగాహన కార్యక్రమం

మిర్యాలగూడ, నవంబర్ 10:- (వార్త మిర్రర్) మహిళలు విద్యార్థులు యువతులు చిన్నవారి నుండి వృద్ధుల వరకు వారు సమాజంలో ఎదుర్కొంటున్న అనగా ఇంటా బయట బడిలో గుడిలో వీధిలో మొదలగు చోట్ల వాళ్ళ వ్యక్తిగత స్వతంత్రానికి హాని కలిగించే ఆకతాయిలు పోకిరిగాళ్లు ఆవారా గాళ్లు చెడు స్వభావం కలిగిన పురుషుల నుండి వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించి షీ టీం సభ్యులకు తెలపాలని పరిష్కారం చేస్తామని ఎఎస్ఐ ఎన్. ప్రభాకర్ తెలిపారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని శస్త్ర స్కూల్ లో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడ ఉంది పనిచేసే విధానం ఎలా సహాయం పొందుకోవాలిఎలా పనిచేస్తుందివారు పని చేస్తున్న విధానం గురించి ప్రమాద సమయంలో ఎమర్జెన్సీలో హండ్రెడ్ కాలు ఏ రీతిగా చేయాలి, హ్యాబిట్యువల్ గా వెంటపడుతున్న వారిని ఎలా చట్టానికి అప్పగించాలన్నారు. మారుతున్న సమాజంలో మారుతున్న పద్ధతుల గురించి అనగా సోషల్ మీడియా, సైబర్ క్రైమ్, సైబర్ ఫ్రాడ్స్, వాట్సాప్ రీల్స్ ఫొటోస్ అనవసరమైన యాప్ల గురించి యువత చెడు మార్గంలో పడి జీవితాలను చిన్నభిన్నం చేసుకుంటున్నారు పురుషులైతే డ్రగ్స్ ఆన్లైన్ బెట్టి డ్రింక్స్ మొదలగు అనేక చెడు వ్యసనాలకు బానిసలై తల్లిదండ్రులకు ఎంతో బాధ కలిగిస్తూ వారు బాధపడుతూ వారి జీవితాన్ని చిన్నాభిన్నం చేసుకుని చట్టానికి కూడా తలనొప్పిగా మారుతున్న స్థితిని వివరించారు.



సమాజంలో సుఖంగా సౌకర్యంగా అందరినీ సంతోషపెట్టేలాగా మనం సంతోషించేలాగా ఏ రీతిగా జీవించాలో ఇంకా అనేక విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ జి రవీందర్, స్కూల్ హెచ్ఎం శ్రీధర్ రెడ్డి, జగన్లు పాల్గొన్నారు.



## నిరుపేద ఆడబిడ్డ పెండ్లికి బియ్యం అందజేత

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 10( వార్త మిర్రర్)

నారాయణపురం మండలం వెంకంభావి తండ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రమావత్ వెంకటేష్ లక్ష్మి దంపతుల ప్రథమ కుమార్తె శాంతి వివాహానికి వెంకంభావి తండా మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులు పానుగోతు పాండురంగ నాయక్ శోభ దంపతులు,పి.టి.ఎన్ సేవ ట్రస్ట్ చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్ ఒక క్వింటల్ బియ్యం వివాహానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, సికిలమెట్ల ప్రభాకర్, ఉప్పల ఆంజనేయులు, కరెంటోత్ రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద వధువు వివాహానికి ఆర్థిక చేయూత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 10

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన పళ్ళికొండ లత అను నిరుపేద మహిళ కూతురు వివాహ నిమిత్తం ఆర్థిక సహాయం కోరగా జమాతే ఇస్లామీ రాయికల్ శాఖ %ళి%,మాజీద్ కమిటీ%రి% ఆధ్వర్యంలో పరమత సహనంతో మానత్వాన్ని చాటుతు పది వేలు రూపాయల నగదు అందజేశారు. ఇట్టి సందర్భంగా జమాతే ఇస్లామీ అధ్యక్షులు షంషీర్, మజీద్ కమిటీ అధ్యక్షులు సోహెల్ లు మాట్లాడుతు మనషులు అందరు ఒక్కటే కష్టాలలో ఉన్నప్పుడు మానవత్వంతో సహాయం చెయ్యడానికి ముందుకు వచ్చామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నయీమ్ .మసూద్ ,ఇంత్యాజ్ ,అఖిల్ తదితరులు పాల్గోన్నారు.

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

## సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి పాషా



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 10

రామన్నపేటలో జరిగిన సిఐటియు జిల్లా మహాసభ లో నూతనంగా కోశాధికారిగా ఎన్నికైన ఎండి పాషా మాట్లాడుతూ 12 గంటల పని దినాన్ని వ్యతిరేకించి వేల మంది ప్రాణాలర్పించి 8 గంటలు సాధించుకున్నటువంటి పని సమయాన్ని ఈనాడు కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ తీసుకువచ్చి పని సమయాన్ని పెంచాలని చూస్తుందని అన్నారు. పని గంటల పెంచే లేబర్ కోడును రద్దు చేయాలని అన్నారు. రామన్నపేట లో జరిగిన మహాసభలలో కార్మికుల సమస్యలు ఉద్యమాలపై చర్చించడం జరిగిందని వివరించారు .ఈ మహాసభలలో చౌటుప్పల్ నుండి ఎన్నికైనటువంటి జిల్లా కమిటీ సభ్యులుగా ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, కలకుంట శివ కుమార్, చీమ కండ్ల శ్రీరాములు,జొన్న కంటి దేవయ్య, ఎన్నిక గావడం జరిగింది.



## అదనపు జిల్లా జడ్జి వేణు, సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ లకు ఘనంగా వీడ్కోలు

మిర్యాలగూడ నవంబర్ 10:-( వార్త మిర్రర్) పదోన్నతి బదిలీలపై వెళ్తున్న మిర్యాలగూడ ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి వేణు, సీనియర్ సివిల్ జడ్జి సుజైయ్ లకు మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు, బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో రెండవ అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి అరుణ్ తేజ్, పలువురు న్యాయవాదులు, సమర్థవంతంగా న్యాయమూర్తులు నిర్వహించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ బేంచ్ అండ్ బార్ సమన్యాయంతో పనిచేసినప్పుడే కక్షిదారులకు సత్వర, సమాన న్యాయం చేయగలమన్నారు. అనంతరం సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు, న్యాయమూర్తులను శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ, జనరల్ సెక్రెటరీ అలుగుబెల్లి భూపతి రెడ్డి, సుండి శ్రీనివాస్, గొడ్డటి సాయికుమార్, చీలిమేల పద్మయ్య, కర్ణం లింగయ్య, ఉమాశంకర్, ఆర్.భాస్కర్ నాయుడు, బార్ సభ్యులు సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు

## ప్రజా కవి తెలంగాణ ఉద్యమ గాయకుడు అందెశ్రీ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది

### స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

అందెశ్రీ ఆయన పదునైన పాటలు, రచనలు తెలంగాణ ఉద్యమానికి ఊపిరిగా నిలిచాయి. ప్రజల ఆశలను ప్రతిధ్వనించాయి. ప్రజాస్వామ్య తెలంగాణ కోసం ఆయన పాట ఎప్పుడూ ప్రశ్నిస్తూనే వచ్చింది అన్నారు, అందెశ్రీ" జయ జయహే తెలంగాణ" అధికారిక గీతాన్ని తెలంగాణ ఉన్నన్ని నాళ్ళు పాడుకుంటూనే ఉంటుంది ఆయన స్ఫూర్తిని గుర్తు చేసుకుం టుంది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము అన్నారు



## శ్రీ ఉమా నాగలింగేశ్వర దేవాలయం లోని శివ స్వాముల అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ స్పీకర్ మధుసూదనాచారి

### - గురు స్వామి ముద్ద గోని సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న మధుసూదనా చారి

ఎల్బీనగర్,10 నవంబర్ బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ చౌరస్తా లోనిశ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ముద్దగొని సతీష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ మొదటి స్పీకర్, శాసనమండలి టిఆర్ఎస్ ప్రతిపక్ష నాయకుడు మధుసూదనా చారి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివ స్వాములు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వాములకు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ముద్దగొని సతీష్ కుమార్ గౌడ్ మాజీ స్పీకర్ మధుసూదనా చారి నీ శాలువాతో ఘనంగా సత్కరించి మహా శివుడి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివ ప్రకాష్, ఆలయ కమిటీ సభ్యులు, శివ స్వాములు సాయినాథ్ రాజ్, కళ్యాణ్, సుబ్బు, సందీప్, పవన్, శివ భక్తులు, అయ్యప్ప స్వాములు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల జీవాలకు నటల మందు వ్యాక్సినేషన్ అందించాలి..



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 10

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని పసుల వైద్యశాల ముందు గొర్రెల మేకలు పెంపకం దారుల సంఘం జిఎంపిఎస్ ఆధ్వర్యంలో జీవాలకు గత రెండున్నర సంవత్సరాల నుండి నట్టల నివారణ మందులు ఇవ్వకపోవడంతో జీవాలు అభివృద్ధి చెందక పెంపకం దారులు అనేక ఇబ్బందులు పడుతూ ప్రైవేట్ మెడికల్ షాపులను ఆశ్రయిస్తూ మందులను కొనుగోలు చేస్తూ ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం తక్షణమే గొర్రెల జీవాలకు నటల మందు వ్యాక్సినేషన్ అందించాలని మందల వద్దనే వైద్యం చేయాలని కోరుతూ బస్సులో దావఖానముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. తనంతరం మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ రెడ్డి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బండారు నరసింహ,జిల్లా సహాయ కార్యదర్శి కొండే శ్రీశైలం, చౌటుప్పల్ మండల అధ్యక్షులు భీమనగొని బాలరాజు,నాయకులు గజ్జి పాండు, గడగోటి జంగయ్య, బాలం పవన్, బెడద ప్రకాష్, బొంత వెంకటేశం, పర్ని శ్రీను రెడ్డి, అరిగే మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు..

## బాల్యవివాహాల పై అవగాహన సదస్సు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 10

బాల్యవివాహాలు లేని భారతదేశమే లక్ష్యంగా బేటి బచావో బేటి పడావో ప్రోగ్రాంలో భాగంగా, రాయికల్ మున్సిపాలిటీలోని గర్ల్స్ హై స్కూల్, బాయ్స్ హై స్కూల్, ఉర్దూ మీడియం హైస్కూల్ స్కూల్లో పిల్లలందరికీ బాల్య వివాహాలపై సఖి కేంద్రం సైకో సోషల్ కౌన్సిలర్ గౌతమి మాట్లాడుతూ, బాల్య వివాహాల వల్ల కలిగే ఇబ్బందులు భవిష్యత్తులో వారు ఎదుర్కొనే అనారోగ్య సమస్యలు, కుటుంబ వ్యవస్థలో బాలికలకు కలిగే ఇబ్బందుల పై వారికి అవగాహన కల్పించడం జరిగింది. అమ్మాయిల వివాహ వయస్సు 18 సంవత్సరాలు నిండి ఉండాలని అబ్బాయిల వివాహ వాస్తు 21 సంవత్సరాలు నుండి ఉండాలని లేనిపక్షంలో ఆ పెళ్ళికి హాజరైన ప్రతి ఒక్కరు కూడా శిక్షకు అర్హులని రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని, వారికి వివరించడం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ సమాజంలో బాలికలపై ఎన్నో అఘాయిత్యాలు జరుగుతున్నాయని, ఏదైనా ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొన్నప్పుడు హెల్ప్ లైన్ నెంబర్స్ కాల్ చేసి వాళ్ళ సమస్య పరిష్కరించుకోవాలని మాట్లాడడం జరిగింది. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, మహిళ హెల్ప్ లైన్ నెంబర్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్



నెంబర్1930 దివ్యాంగులం మరియు వయోవృద్ధులు టోల్ ఫ్రీ నెంబర్స్ కూడా వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాఘవులు, ఏపీఎం నరహరి, స్కూల్స్ ఉపాధ్యాయ బృందం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మెంబర్స్, అంగన్వాడి టీచర్స్, బాల, బాలికలు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన అభినందనీయం...

### లయన్ రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 10

నిరుపేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు లయన్స్ క్లబ్ సహకారం అభినందనీయం అని లయన్ రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్ బాబు అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో నీటి వినియోగ సౌకర్యార్థం 1000 లీటర్ వాటర్ ట్యాంక్, పదవతరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు లయన్ రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్, డిసి మ్యాకల రమేష్, ఆడెపు రాంప్రసాద్ ల సహకారంతో మూడు బస్తాల అటుకుల బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకుంటారని ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని సూచించారు. రాబోయే కాలంలో లయన్స్ క్లబ్ సేవలను ప్రభుత్వ పాఠశాలల్లో మరింతగా విస్తృతంగా అందించాలన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నవంబర్ మాసంలో డయాబెటిక్ పై ప్రజలకు అవగాహన కల్పించి డయాబెటిక్ శిబిరాలు నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్



అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్, కోశాధికారి బెక్కం తిరుపతి, డిసి బత్తిని భూమయ్య, ఉపాధ్యక్షులు వాసం స్వామి, లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, కొయ్యేడి మహిపాల్, కాటిపెల్లి రాంరెడ్డి, ఆడెపు రాంప్రసాద్, సుదవేణి మురళి, నిమ్మల వెంకట్ రెడ్డి, ఎలిగేటి అనిల్, కట్ల నర్సయ్య, పారిపెల్లి శ్రీనివాస్, సాంబారు శ్రీనివాస్, మండల విద్యాధికారి రాఘవులు, ఉపాధ్యాయులు పొన్నం రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత పర్యావరణ్ రక్షక్ అవార్డు విజేతలకు త్వరలో అవార్డులు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి

జగిత్యాల జిల్లా రాయికల్ మండల వ్యాప్తంగా మట్టి దేవుని విగ్రహాల వాడకం ప్రకృతి మరియు పర్యావరణ రక్షణ మరియు ప్లాస్టిక్ నిర్మూలన కృషి చేసిన వ్యక్తులకు సంస్థలకు పర్యావరణ రక్షక్ అవార్డులు, కరోనా సమయంలో సామజిక సేవ చేసిన వైద్యులకు మరియు రక్షదాతలకు యువనాయకులు మార్గదర్శకులు విద్యా వేత్తలకు ఉపాధ్యాయులకు, జర్నలిస్ట్ లకు న్యాయ వాదులకు వివిధ కేటరిగిలో ప్రజాచైతన్య వేదిక ఆధ్వర్యంలో అవార్డులు అందజేయనున్నాము. అందులో భాగంగా మొదటి విడతగా పర్యావరణ్ రక్షక్ అవార్డు గ్రహీతల వివరాలు మట్టి దేవుళ్ళ ప్రతిమలు 2025 రాయికల్ మహేంద్ర సంఘం, గోనే కాపు రెడ్డీస్, ఆలూర్ నవదుర్గ సేవ సమితి రాయికల్, విశ్వా యూత్ రాయికల్, మెసారపు శ్రీకాంత్ ,%ళి% మట్టి వినాయక విగ్రహాలు పంపిణి ,%రి%మాచర్ల మారుతి , %ళి% పంక్షన్ లకు ఉచితంగా స్టీల్ గ్లాస్ లు %రి% అంబల్ల శివా %ళి%పర్యావరణ హితంగా పంక్షన్ నిర్వహణ %రి% సుంకిశాల సత్తయ్య %ళి% మొక్కల పునరుద్దరణ పార్క్ ఏర్పాటు %రి% ఎంపిక చేయనైనది త్వరలో నిర్వహించ నున్న కార్యక్రమంలో అవార్డులు అందజెయ్యనున్నట్లు ప్రజా చైతన్య వేదిక -రాయికల్ చింతకుంట సాయికుమార్ ఒక ప్రకటన లో తెలిపారు.



## బాల్యవివాహాలను ఆపండి పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 : రంగారెడ్డి జిల్లా ప్రజావాణికి 29 ఫిర్యాదులు.. రెవెన్యూ శాఖ -13, ఇతర శాఖలు 16, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 29 ఫిర్యాదులు అందాయి.ప్రజలు తమ సమస్యలను కలెక్టర్‌కు వినిపిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన వినతులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే పరిష్కరించాలని పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 13,ఇతర శాఖలకు 16, మొత్తం 29 దరఖాస్తులు అందాయని తెలిపారు.అనంతరం జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన కలెక్టర్,సంక్షేమ హాస్టళ్లు గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు.జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా అవగాహన కల్పించాలి,పత్తి,వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.తరువాత కలెక్టర్ బాల్యవివాహాలను ఆపండి పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల అధికారులు, మండల తహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.


## మైనారిటీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.

### తెలంగాణ రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి మహమ్మద్ అజరుద్దీన్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

హైదరాబాద్ లో నూతనంగా తెలంగాణ రాష్ట్ర మైనార్టీ శాఖమంత్రిగా సచివా లయంలో బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ అజారాద్దీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజక వర్గం మైనార్టీ నాయకులు ఎండి రహీమ్ షరీఫ్, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపానని అన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మసీదులు శిథిలావస్థలో ఉన్నాయని వాటి ని మరమ్మతులు చేయించేలా కృషి చేయాలని, ఇమాములకు ఆర్థిక ప్రోత్సాహం అందించాలని పలు మైనార్టీ సమస్యలను మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ కు తెలిపానని అన్నారు



## జర్నలిస్టుల పిల్లల విద్యకు రాయితీ ఇవ్వాలని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ని కోరిన.పద్మారావు కాపు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 : రంగారెడ్డి జిల్లా కొంగరికలాన్‌లో ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సి.నారాయణ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన అన్వేషణ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఈ.పద్మారావు కాపు విలేకరుల పిల్లల స్కూల్ ఫీజులో రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.విలేకరులు సమాజానికి అద్దం పట్టే వృత్తిలో నిరంతరం కష్టపడి పనిచేస్తున్నారని చాలామంది ఆర్థిక ఇబ్బందులతో పిల్లల విద్యాభ్యాసం భరించడంలో ఇబ్బందులు పడుతున్నారని ఆయన వివరించారు ప్రభుత్వం మరియు విద్యాశాఖ తరఫున జర్నలిస్టుల కుటుంబాలకు ప్రోత్సాహక చర్యలు చేపట్టాలని కోరారు.కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించారు ఈ సందర్భంగా ఈ.పద్మారావు మాట్లాడుతూ విద్య ప్రతి కుటుంబానికి ప్రాథమిక హక్కు.జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తారు.అలాంటి విలేకరుల పిల్లల విద్యకు చిన్న సహాయం అయినా పెద్ద ప్రోత్సాహమే అని పేర్కొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన తీగల అనిత రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దమ్మ తండా లో మిస్టిక్ సెల్ అధ్యక్షుడు నరసింహ నాయక్, నూతన నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా.. మాజీ జడ్పీ చైర్ పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి హాజరై ప్రారంభం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల్ అధ్యక్షులు ఆవుల యాదయ్య తోపాటు పెద్దమ్మ తండా మాజీ సర్పంచ్ విట్టల్ నాయక్ చిన్న తుప్పర గ్రామ మాజీ సర్పంచ్ పోలేపల్లి శ్రీనివాస్, చిన్న తుప్పర గ్రామ శాఖ అధ్యక్షులు ఆదిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి చంద్రయ్య, సతీష్ చందర్ మరియు తదితర నాయకులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## తెలంగాణ గీతం రచయిత అందెశ్రీకి ప్రగతి పాఠశాలలో ఘన నివాళి

వార్త మిర్రర్ రాయికల్ప్రతినిధి నవంబర్ 10

తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ" రచయిత, ప్రముఖ కవి మరియు రచయిత అందెశ్రీ మరణ వార్తతో సాహిత్య రంగం విషాదంలో మునిగిపోయింది. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్‌లోని ప్రగతి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఆయనకు ఘన నివాళి అర్పించారు.పాఠశాల ప్రాంగణంలో అందెశ్రీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి,రెండు నిమిషాల మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాలె శేఖర్ మాట్లాడుతూ, అందెశ్రీ రచనలు తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిదాయకమని, ఆయన కలం ద్వారా తెలంగాణ ఆత్మ, సంస్కృతి ప్రతిధ్వనించిందని పేర్కొన్నారు.అందెశ్రీ రచించిన "జయ జయహే తెలంగాణ" గీతం తెలంగాణ ప్రజల్లో గౌరవం, స్వాభిమానం కలిగించిందని అన్నారు. విద్యార్థులు ఆయన సాహిత్య వారసత్వాన్ని స్మరించుకుంటూ, తెలంగాణ స్ఫూర్తిని తమలో నింపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా కవి తెలంగాణ ఉద్యమ గాయకుడు అందెశ్రీ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : అందెశ్రీ ఆయన పదునైన పాటలు, రచనలు తెలంగాణ ఉద్యమానికి ఊపిరిగా నిలిచాయి. ప్రజల ఆశలను ప్రతిధ్వనించాయి. ప్రజాస్వామ్య తెలంగాణ కోసం ఆయన పాట ఎప్పుడూ ప్రశ్నిస్తూనే వచ్చింది అన్నారు, అందెశ్రీ" జయ జయహే తెలంగాణ" అధికారిక గీతాన్ని తెలంగాణ ఉన్నన్ని నాళ్ళు పాడుకుంటూనే ఉంటుంది ఆయన స్ఫూర్తిని గుర్తు చేసుకుంటుంది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము అన్నారు

## మిర్యాలగూడలో భృణ హత్య రోడ్డునపడ్డ అపరిపక్వత ఆడపిల్ల కుక్క నోటిలోకి

మిర్యాలగూడ, నవంబర్ 10:- (వార్త మిర్రర్) గర్భం దాల్చగానే గర్భంలో ఉన్నది ఆడ మగ అని స్కానింగ్ తో ఆడపిల్లని తెలవగానే అవయవాలు ఏర్పడడంతో గర్భంలోనే ఆడపిల్లలను భూమి మీద పడకుండా అంతమోదిస్తున్న సంఘటన ఎన్నో జరుగుతున్నాయి. 5 నెలలకే ఆడపిల్ల అని తెలుసుకొని పరిపక్వత పొందని ఆడపిల్లను మిర్యాలగూడ సబ్ జైలు రోడ్డు విద్యానగర్ కాలనీలో పడేసిన సంఘటన సోమవారం కలకలం రేపింది. ఈ సంఘటనపై ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి మాట్లాడుతూ పేదరికం అవగాహన లోపం వల్ల ఇటువంటి ఘోరాలు జరుగుతున్నాయి. మహిళా రక్షణ ఆడపిల్లల భద్రత ప్రభుత్వాలు చట్టాల అమలు చేయకపోవడాన్ని ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అందువలన ఘటనపై పోలీసు అధికారులు తక్షణమే సమగ్ర విచారణ జరిపించి ఘటనకు కారణమైన వారిని అంగన్వాడి, ఆశవర్కర్ల ద్వారా విచారణ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదనిఅఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వ) జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి డిమాండ్ చెశారు.



## జిల్లా రైఫిల్ జట్లకు కేంద్రీయ పాఠశాల విద్యార్థినిలు ఎంపిక

మిర్యాలగూడ, నవంబర్ 10:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ కేంద్రీయ విద్యాలయంకు చెందిన విద్యార్థులు జిల్లా రైఫిల్ షూటింగ్ కు ఎంపికయ్యారు. విద్యార్థులను మండల విద్యాధికారి బాలునాయక్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ కర్ర నానిప్రసాద్ అభినందించారు. 14 సంవత్సరాల విభాగంలో బి.రిషిక, డి.కృతిక, జి.సిరి, చందన, టి.స్త్రీలాస్య, 17 సంవత్సరాలలోపు బాలికలు ఆర్.శివప్రియ, వి.కీర్తన, ఏ.శ్రీతృదిక, వి.మనోజ్ఞ, డి.నేత్ర ఎం.నిఖిల్ జిల్లా జట్లకు ఎంపికయ్యారు. వీరు రాష్ట్రస్థాయిలో జరుగు పోటీలలో పాల్గొంటారు. వీరిని ఫిజికల్ డైరెక్టర్ వెంకటరత్నం పిఇటి సతీష్ ను ఎంపిక కృషి చేసినందుకు అభినందించారు

# సిజే పై దాడికి నిరసనగా నవంబర్ 17న ఛలో ఢిల్లీ.

### -కులవివక్షతను ఎదుర్కోవడానికే దళిత ఆత్మగౌరవ పోరాటం.

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 : విశ్వాసాలు, ధర్మాల పేరుతో చట్టాలను రాజ్యాంగ వ్యవస్థలను గౌరవించకుండా దాడులు చేస్తామంటే సహించేది లేదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ అన్నారు మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సీజే పై దాడి చేసి దళితుల ఆత్మగౌరవాన్నే కాకుండా న్యాయ వ్యవస్థ స్వతంత్రతను, గౌరవాన్ని రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీశారని దీనికి వివక్షతనే ప్రధాన కారణమని ఆ వివక్షతను ఎదుర్కోవడానికే నవంబర్ 17న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని ఈ ఢిల్లీకి యువతరం సిద్ధమై ఆత్మగౌరవ పోరాటంలో భాగం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు.భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఈ దేశ వ్యవస్థలన్నీ ఎలాంటి చర్యలకు ఉపక్రమించకుండా మౌనం వహించి అంటరానితనాన్ని ప్రదర్శించాయని అన్నారు. ఈ దేశ చట్టపరమైన వ్యవస్థలకు కూడా దళితులు అంటరానివారయ్యారని మండిపడ్డారు. గవాయి దళితుడు కావడం వల్లనే వ్యవస్థలన్నీ మౌనం వహించాయని , కానీ అదే స్థానంలో ఉన్నత వర్గాలకు చెందిన న్యాయమూర్తి ఉంటే ఇప్పటికే స్పందించి శిక్షలు వేసే వారని అన్నారు.దేశానికి అత్యున్నతమైన న్యాయ వ్యవస్థ అధిపతిగా ఉన్నా కూడా ఇంత కులవివక్షత పాటించడం అత్యంత అమానుషం అని అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని..? ఇలాంటి పరిస్థితుల్లో రక్షణ ఎక్కడ ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే దళితుల ఆత్మగౌరవ ఉద్యమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలన్నీ చట్టప్రకారం పని చేయాలని అన్నారు.దాడులకు పాల్పడ్డ వారు దాడులను సమర్థించుకుంటుంటే ,మళ్ళీ దాడులు చేస్తామని మాట్లాడుతున్న చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని గుర్తుచేశారు.విశ్వాసాల పేరుతో దాడులకు పాల్పడితే శిక్షలు వేయకపోవడం చట్టవిరుద్ధం అని విశ్వాసాల పేరుతో, ధర్మాల పేరుతో దళితుల మీద దాడికి పాల్పడితే కేసులు పెట్టరా ? శిక్షలు వేయారా? అరెస్టులు చేయరా ? ఇదేమి న్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివక్షతను గట్టిగా ఎదుర్కోవడానికి ఈ నెల 17న మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఛలో డిల్లీకి పిలుపునిస్తున్నామని, రాజ్యాంగ రక్షణ కోసం ,దళితుల మీద దాడులు ఎదుర్కోవడం కోసం ఎక్కడైతే దాడి జరిగిందో అక్కడే దేశానికే ఓ సంకేతనిద్దాం మన అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని, న్యాయాన్ని కాపాడుకోవడం కోసం నవంబర్ 17న ఛలో డిల్లీకి దళితులు, పీడిత వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ, మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బక్కని అశోక్ మాదిగ, అనిల్ మాదిగ, జోగు నాగభూషణం మాదిగ, కల్లేపల్లి బాలరాజు మాదిగ, సుమన్ మాదిగ, సిద్ధులు మాదిగ, వరుణ్ మాదిగ, ఎర్ర నవీన్ మాదిగ, సుదర్శన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యత గా తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 10

రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యత గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రత జిల్లాస్థాయి సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో వివిధ కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి, దీనివల్ల మనుషుల ప్రాణాలు పోయి కుటుంబాలు వీధిన పడుతున్నాయి ,రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మానవ తప్పిదాల వల్ల రొడ్డు ప్రామాదాలు జరగకుండా చూడాలి, ఇందుకు వివిధ శాఖలు సమన్వయంతో వ్యక్తిగత శ్రద్ధ వహించి పని చేయాలి. రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను గుర్తించి ఇకపై అక్కడ ప్రమాదాలు సంభవించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. ప్రత్యేకించి పోలీస్ శాఖ గుర్తించిన బ్లాక్ స్పాట్లు, సూచించిన ప్రదేశాలలో ప్రమాదాల నివారణకు ఆర్ అండ్ బి ,నేషనల్ హైవే ,అలాగే ఇతర శాఖలు పూర్తి సహకారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలి ,స్కూల్ బస్సుల వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రతి స్కూలు వాహనానికి సైడ్ మిర్రర్లు ఏర్పాటు చేయడమే కాకుండా, బస్సులో సహాయకున్ని తప్పనిసరిగా ఉంచేలా చర్యలు తీసుకోవాలి ,వారి నుండి ఇండెమినెట్ బాండును తప్పనిసరిగా తీసుకోవాలి, ఆర్టీసీ బస్సుల ద్వారా యాక్సిడెంట్లు జరగకుండా ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టాలి , ప్రమాదాలను నివారించేందుకు అన్ని వాహనాలకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇటీవల వర్షాల వల్ల చిట్యాల అండర్ పాస్ వద్ద నీరు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్మావడం జరిగింది, ఈ విషయంపై ఇరిగేషన్,నేషనల్ హై వే, ఆర్ అండ్ బి తదితర శాఖలు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇదే సమస్య ఇనుపాముల వద్ద కూడా గుర్తించడం జరిగిందని పోలీసు అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా దానిపై కూడా తక్షణం స్పందించాలని ఆదేశించారు .మర్రి గూడా బైపాస్ వద్ద రోడ్డుపై గుంతలు పడినందున మొరం వేయించారని అన్నారు.జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన వివిధ రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రదేశాలను పోలీసు శాఖ ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత శాఖ అధికారులకు అధికారికంగా తెలియజేయడం జరుగుతున్నదని, వీటన్నిటినిపై తక్షణమే స్పందించి ప్రమాదాలు నివారించాలని,చిట్యాల అండర్ పాస్ వద్ద వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల నాలుగైదు రోజులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరిగిందని, దీనికి శాశ్వత పరిష్కారం కనుక్కోవాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. సర్వీస్ రోడ్లు లేకుండా పెట్రోల్ బంకులు నిర్వహిస్తున్న వారికి నోటీసులు జారీ చేసి సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేకించి ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, నల్గొండ పట్టణంలో క్లాక్ టవర్ ,వైఎస్ఆర్ చౌరస్తా తదితర చౌరస్తాలలో లైటింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ తో కోరారు జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి, ఆర్ఎమ్ ఆర్టిసి. కె. జానీ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, డీఎస్పీ శివరాం రెడ్డి, పోలీస్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# రూ. 714.73 కోట్ల వ్యయంతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో

### సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి ....కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 10...ప్రాజెక్ట్ పునరాభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులు డిసెంబర్, 2026 నాటికి పూర్తికానున్నాయని కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సోమవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఆయనతో పాటు దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్.గోపాలకృష్ణన్, దక్షిణ మధ్య రైల్వే ప్రధాన పరిపాలనా అధికారి/నిర్మాణం రణధీర్ రెడ్డి,దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఎ.శ్రీధర్, ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. కేంద్ర మంత్రి నిర్మాణంలోనున్న స్టేషన్ భవనం రెండు వైపులా కొనసాగుతున్న పనులను తనిఖీ చేశారు. అభివృద్ధి పనుల పురోగతిని స్వయంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశాలలో తీసుకుంటున్న భద్రతా చర్యలను కూడా ఆయన సమీక్షించారు. తరువాత కేంద్ర మంత్రి స్టేషన్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ బ్రిటిష్ కాలంలో నిర్మించబడిందని, నేడు ఇది దక్షిణ భారతదేశంలో అత్యంత ముఖ్యమైన స్టేషన్లలో ఒకటిగా ఉందని, రోజుకు 1.97 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారని మరియు రోజుకు 100 కి పైగా రైళ్లు ఈ స్టేషన్ గుండా రాకపోకలు సాగిస్తున్నాయని అన్నారు. ప్రయాణీకుల అవసరాలను తీర్చడానికి ఈ స్టేషన్‌ను రూ. 714.73 కోట్ల వ్యయంతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ప్రయాణీకుల సౌకర్యాలు మరియు ఆధునిక నిర్మాణంతో పునరాభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సిగ్నల్స్, ట్రాక్‌లు రైలు సేవలకు అంతరాయం లేకుండా నిర్మాణ పనులు చేపట్టినట్లు గౌరవ కేంద్ర మంత్రి తెలిపారు. రద్దీ సమయాల్లో (గంటకు దాదాపు 23,000 మంది ప్రయాణికులు) ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ, రైలు వినియోగదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పునరాభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. విమానాశ్రయాలతో సమానంగా ప్రపంచ ప్రమాణాలతో స్టేషన్‌ను పునరాభివృద్ధి చేస్తున్నామని ఈ స్టేషన్ హైదరాబాద్ నగరంలోఒక ఆకర్షణ కేంద్రంగా ఉండబోతుందని ఆయన తెలియజేశారు. జి. కిషన్ రెడ్డి ఈ ప్రాజెక్టు ముఖ్యాంశాలను వివరిస్తూ, 3 ఎకరాల స్థలంలో డబుల్ స్టోరీ స్కై కాన్కోర్స్, 3,000 మంది ప్రయాణీకులకు వసతి కల్పించే సామర్థ్యంతో వెయిటింగ్ హాల్ కోసం స్థలం, రెస్టారెంట్లు, రిటైల్ కేంద్రాలు, వినోద సౌకర్యాలుబీ 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు, 2 ట్రావెలేటర్లు, 5000 కిలోవాట్ల సోలార్ ప్లాంట్,అధునాతన భద్రతా వ్యవస్థలు, రోజుకు 5 లక్షల లీటర్ల సామర్థ్యంతో మురుగునీటి శుద్ధి కర్మాగారాలు, వర్షపు నీటి ఇంకుడు గుంటలు, తూర్పు అండ్ పశ్చిమ మెట్రో స్టేషన్ల స్కైవేతో పాటు బస్ స్టేషన్ మొదలైన వాటితో అనుసంధానించే నడక మార్గాల ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ పనులు దశలవారీగా చేపట్టబడుతున్నారని ఆయన తెలియజేశారు. ఈ సంవత్సరం మల్టీ-లెవల్ కార్ పార్కింగ్ పూర్తవుతుందని, దక్షిణం వైపు బ్లాక్ రాబోయే 4 నెలల్లో పూర్తవుతుందని ఆయన పేర్కొన్నారు. ఉత్తరం వైపు భవనం, ప్లాట్‌ఫారమ్‌లు, కవర్ ఓవర్ ప్లాట్‌ఫారమ్‌ల పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన చెప్పారు. మొత్తం ప్రాజెక్టును డిసెంబర్, 2026 నాటికి పూర్తి చేయాలని ప్రణాళిక వేసినట్లు ఆయన తెలిపారు.భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్టేషన్‌ను పునరాభివృద్ధి చేస్తున్నామని, పని పూర్తయిన తర్వాత రోజుకు 2.7 లక్షల మంది ప్రయాణికులకు మరియు గంటకు 32,500 మంది ప్రయాణికులకు వసతి కల్పిస్తుందని మంత్రి అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను తెలంగాణ రాష్ట్రానికి రూ. 5,337 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు పేర్కొన్నారు. గత 10 సంవత్సరాలలో, తెలంగాణలో 346 కిలోమీటర్ల మేర కొత్త రైలు మార్గాలు, 487 కిలోమీటర్ల డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్ పనులు పూర్తిచేయబడి మన్నికలోకి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. పదేళ్లలో రికార్డు స్థాయిలో 1959 ట్రాక్ కిలోమీటర్ల విద్యుదీకరణ జరిగిందని, తెలంగాణలో 100శాతం విద్యుదీకరణ పూర్తయిందని ఆయన అన్నారు. అదేవిధంగా, గడచిన 10 సంవత్సరాలలో 293 ఆర్యుబీలు, 43 ఆర్.ఓ.బిలు, 49 ఎఫ్.ఓ.బి లు నిర్మించబడ్డాయని తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న కొమరవెల్లి రైల్వే స్టేషన్ పనులు 96 శాతం పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు. యాదాద్రికి ఎం.ఎం.టి.ఎస్ రెండవ దశ పనులు త్వరలో ప్రారంభమవుతాయని ఆయన పేర్కొన్నారు. కేంద్ర మంత్రి అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను అమృత్ స్టేషన్లుగా పునరాభివృద్ధి చేస్తున్నట్లు తెలియజేశారు. వీటిలో బేగంపేట, వరంగల్ మరియు కరీంనగర్ స్టేషన్లు ఇటీవల ప్రారంభించబడ్డాయని తెలిపారు. సికింద్రాబాద్ మరియు కాచిగూడ స్టేషన్లలో వందే భారత్ రైలు నిర్వహణ సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కవచ్ మరియు ఇతర ఆధునిక సిగ్నలింగ్ అంశాలను వేగంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో . సికింద్రాబాద్ ఇరిసెట్లో 'సెంటర్ ఫర్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయబడిందని కూడా ఆయన తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ ప్రాజెక్టుల మొత్తం వ్యయం రూ. 42,219 కోట్లు అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు .

# ఘనంగా అందెశ్రీ కి నివాళులు



మిర్యాలగూడ , నవంబర్ 10 :-( వార్త మిర్రర్) తెలంగాణ కళాకారుడు కవి రచయిత అందెశ్రీ మృతి కళాకారుల లోకానికి తీరనిలోటని సామాజికవేత్త జాడి రాజు, సామాజికవేత్త ప్రభాకర్, కళాకారుడు కిరణ్ కుమార్, దారం మల్లేష్ బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్ నాయక్, బి.రామయ్యలు అన్నారు. సోమవారం స్థానిక అమరవీరుల స్తూపం వద్ద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి గీతాంజలి అందించిన గొప్ప నాయకుడు అంటే శ్రీ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ ఉధృతంగా కొనసాగడానికి అందెశ్రీ పాటలు ఉద్యమకారులను ఆకట్టుకొని ఉద్యమం వైపు ఆకర్షితుల చేశాయని అన్నారు అందెశ్రీ ఆశయాలను సాధించాలని పలువురు కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో తన గానం ద్వారా ఉద్యమకారులను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం వైపు నడిపించారన్నారు అనంతరం అమరవీరుల స్థూపం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రామయ్య కొండల్, మురళి యాదవ్ జయరాజు, వేణు, సత్యనారాయణ, నాగిళ్ళ కొండల్ పాల్గొన్నారు